
రచయిత్రి
[ సవరించి, పెంచిన ప్రతి ]
రంగనాయకమ్మ

# రచయిత్రి

[సవరించి, పెంచిన ప్రతి]

రంగనాయకమ్మ

**స్వీట్ హోమ్ పబ్లికేషన్స్**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
**హైదరాబాదు - 500 033**

రచయిత్రి

( నవల )

పేజీలు : 218

[రాయల్ సైజులో
హార్డ్ బౌండ్ తో]

ధర : 70 రూ.లు

రచనా కాలాలు :
మొదటి సారి : 1965
రెండవ సారి : 2007

సవరించిన ఈ ప్రతికి,
మొదటి ముద్రణ : **2008 సెప్టెంబరు**

ముఖ చిత్రమూ,
లోపలి చిత్రాలూ :
**కె.ఎన్.భాస్కర్**

కంపోజింగ్ & పేజ్ మేకప్ :
**ఎమ్.శారద**

ముద్రణ :
**చరితా ఇంప్రెషన్స్,**
1-19-1126/బి,
ఆజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా,
హైదరాబాదు - 500 020.

బైండింగ్ :
**వై.వి. రెడ్డి బైండింగ్ వర్క్స్**
మూసారాంబాగ్, హైదరాబాదు - 36.

ప్రతులకు :
**అరుణా పబ్లిషింగ్ హౌస్**
ఏలూరు రోడ్డు
**విజయవాడ - 520 002.**
(ఫోన్: 0866 - 2431181)

**రంగనాయకమ్మ అడ్రసు :**
76, లేక్-సైడ్ కాలనీ
(దుర్గం చెరువు దగ్గిర)
జూబ్లీ హిల్స్ పోస్టు
హైదరాబాదు - 500 033

# ముందు మాట

## [ సవరించి పెంచిన ప్రతి కోసం రాసినది ]

ఈ నవల నేను 1965 లో రాశాను. ఇప్పటికి 43 సంవత్సరాల కిందట. అప్పుడు ఈ కథా విధానం అంతా బాగానే నచ్చింది. నచ్చింది కాబట్టే అలా రాశాను. అది, ఆ సంవత్సరం లోనే ''జయశ్రీ'' మాస పత్రికలో ( బెజవాడ నించి ) సీరియల్‌గా ప్రారంభమైంది.

తర్వాత పుస్తకంగా కూడా ఇప్పటికి **6** ముద్రణలు వచ్చింది. ( 1966, ?, 1973, 1975, 1985, 1999 ) ప్రతి పునర్ముద్రణ సమయంలోనూ ఒక సారి చదువుతూనే వున్నాను.

ఎప్పుడో అసంతృప్తి ప్రారంభమైంది. అక్కడక్కడా తప్పులు తోచడం, విమర్శలు తలెత్తడం, ప్రారంభమయ్యాయి.

ఆ తప్పుల మీద విమర్శలతో, **4** వ ముద్రణ సమయంలో ( 1975 లో ) ఒక పెద్ద 'ముందు మాట' రాసి అప్పటికి సంతృప్తి పడ్డాను.

తర్వాత, **5** వ, **6** వ ముద్రణలు కూడా అయ్యాయి. **6** వ ముద్రణ పుస్తకాలు అయిపోయి చాలా కాలం అయినా, దీని పునర్ముద్రణ మీద ఆసక్తి లేకుండా పోయింది. ఈ నవల మీద నా అసంతృప్తి, **4** వ ముద్రణలో రాసిన పెద్ద 'ముందు మాట' తో కూడా పోలేదని అప్పటికి బాగా అర్థమైంది. ఇక దీని పునర్ముద్రణని ఆపివెయ్యాలనే ఆలోచన కూడా కొన్నాళ్ళు సాగింది.

కానీ ఆ కథ మంచిది. దాన్ని పూర్తిగా ఆపివెయ్యడం కూడా ఇష్టం లేకపోయింది. ఇక మిగిలిన మార్గం, అదే కథని మళ్ళీ రాయడమే. ప్రచురణ ఆపివెయ్యాలనే ఆలోచన మానుకుని, గతంలో అసంతృప్తి కలిగించిన పొరపాట్లని సవరిస్తూ చాలా

భాగాలు తిరిగి రాయాలని నిర్ణయించుకున్నాను. ఆ పనే చేశాను.

కథా వస్తువు దాదాపుగా అదే. పాత్రలూ అవే. సంఘటనల వివరాలూ, సంభాషణలూ, చాలా మారాయి. కొన్ని చోట్ల కొత్త సంఘటనలు చేరాయి.

కథా కాలం ఆ నాటిదే. ఆ నాటి మధ్య తరగతి కుటుంబాల్లో ఇంట్లో ఫోనులూ, టీవీలూ, స్కూటర్లూ, లేవు. ఈ సవరించిన మార్పుల్లో కూడా అవి లేవు. ఈ సర్దుళ్ళూ దిద్దుళ్ళూ, మార్పులూ చేర్పులూ జరిగే సరికి, నవలలో నూటికి 90 పాళ్ళు మారింది. ఈ పద్ధతి ఇంగ్లీషులో వుంది. ఎక్కువ నిడివి గల రచనని క్లుప్తం చేస్తే, దాన్ని 'ఎబ్రిడ్జిడ్ ఎడిషన్' అంటారు. లేదా, పాత దాంట్లో సవరణలూ మార్పులూ చేస్తే, 'రివైజ్డ్ ఎడిషన్' అంటారు. సవరణలతో పాటు చేర్పులు కూడా చేస్తే, 'రివైజ్డ్ అండ్ ఎన్‌లార్జ్డ్ ఎడిషన్' అంటారు. ఈ నవలని మళ్ళీ రాసే పనిలో, ఈ మూడు రకాల మార్పులూ జరిగాయి. ఈ 'తిరిగి రాసే పని' 2007 చివర్లో జరిగింది.

ఈ మారిన నవల, 'ఆంధ్రప్రభ' దిన పత్రికలో, డైలీ సీరియల్‌గా, 2008 ఫిబ్రవరి 3 నుంచీ, దాదాపు 5 నెలలపాటు వచ్చింది.

ఒకే పేరూ, దాదాపు ఒకే కథా గల నవలని, 40 సంవత్సరాల తర్వాత మళ్ళీ రాయడమూ, ఒకే నవలని 2 సార్లు సీరియల్‌గా ప్రచురించడమూ, దీని విషయంలో జరిగాయి.

'ప్రభ' లో సీరియల్ ప్రచురణ ముగిసిన తర్వాత కూడా, నవలలో కొన్ని సందర్భాల్లో మళ్ళీ కొన్ని కొత్త పేరాలు రాశాను. అదంతా ముగిసిన తర్వాతే, సవరించిన కథకి, పుస్తకంగా ఈ మొదటి ముద్రణ. లేదా వెనకటి ముద్రణల నించీ లెక్క కడితే, ఇది **7** వ ముద్రణ.

దీనికి వెనకటి **6** ముద్రణల వరకూ ' బాపు' వేసిన ముఖ చిత్రం వుండేది. అది కథలో పాత్ర స్వభావానికి తగినదిగా లేదనీ, దాన్ని మార్చాలనీ, గతంలో కొన్ని సార్లు అనుకున్నా, అప్పుడు ఈ నవల మీదే ఆసక్తి లేక ఆ విషయంలో శ్రద్ధ పట్టలేదు. ఇప్పుడు, ఈ **7** వ ముద్రణ నించీ ముఖచిత్రం మారింది.

ఈ సవరించిన కథ ' ఆంధ్రప్రభ' లో సీరియల్‌గా వచ్చి నప్పుడు, ప్రతి రోజూ ఒక బొమ్మ వుండేది. ఆ బొమ్మల్లో చాలా బొమ్మలు నాకు నచ్చాయి. వాటిని కూడా పుస్తకంలోకి తీసుకోవాలనిపించింది. అయితే ఆ బొమ్మల్లో, తలల్లో పెద్ద పెద్ద పూల దండలూ, చెవులకు పెద్ద పెద్ద లోలకులూ, ఇంటి నిండా తివాచీలూ, అడుగడుగునా పూల కుండీలూ, కథలో రాయనివి చాలా వుంటే, వాటిని తీసివెయ్యమని ఆర్టిస్టు భాస్కర్ గారిని అడిగితే, ఆయన అలాగే మార్చి ఇచ్చారు. అంతేగాక, సీరియల్లో రాని బొమ్మలు కూడా కొన్ని కావాలని అడిగితే, భాస్కర్ గారు అవి కూడా కొత్తగా వేసి ఇచ్చారు. ముఖ చిత్రమే గాక, ఈ నవలలో 74 బొమ్మలు వున్నాయి. ఈ బొమ్మల విషయంలో, భాస్కర్ గారు చాలా సహకరించారు.

గతంలో, **4** వ ముద్రణ సమయంలోనే రాసిన పెద్ద ముందు మాట కూడా ఈ పుస్తకంలో చివర్లో వుంది. అది గతంలో జరిగిన పొరపాట్లని చూపిస్తుంది.

దాని తర్వాత, ' చివరి మాట' ఒకటి వుంటుంది. అది, ఈ సవరించిన ముద్రణ సమయంలోనే కొత్తగా రాసినది.

ఇప్పుడు, ఈ నవల గురించి నాకు వెనకటి అసంతృప్తులేమీ లేవు. ఇక మీదట ఈ ప్రతే పునర్ముద్రణ అవుతూ వుంటుంది.

20-9-2008




ఈ బొమ్మ, గత **6** ముద్రణల్లోనూ ముఖచిత్రంగా వుంది.

చిత్రకారుడు – **బాపు**

# రచయిత్రి



"విజయ నీకు నచ్చలేదంటే.... చాలా ఆశ్చర్యంగా ఉంది మోహన్!" — హఠాత్తుగా అంది అతని వదిన రుక్మిణి వేడి వేడి కాఫీ టేబుల్ మీద పెడుతూ.

తడి టవల్‌తో మొహం తుడుచుకుంటూ అద్దం ముందు నిలబడ్డాడు మోహన్ — "నచ్చలేదని నేనెప్పుడన్నాను వదినా?"

"నీ మాటలకీ చేతలకీ పొంతన వుండదు!" — విస్మయంగా చూసింది రుక్మిణి. "ఇష్టం లేదంటే నచ్చలేదని కాదూ?"

"ఏ ఊళ్ళో చదువుకున్నావు నువ్వు?"

"ఆఁ, ఇక నీ దగ్గిరే నేర్చుకోవాలి ద్వంద్వార్థాల చదువు."

నవ్వు దాచుకొని అద్దంలో చూసుకుంటూ తల దువ్వుకోవడం మొదలుపెట్టాడు మోహన్.

"ఎంతైనా చాలా మారిపోయావు లెద్దూ!" — నిష్ఠూరంగానే అంది రుక్మిణి. "ఎప్పటి లాగా మనసు విప్పి మాట్లాడ్డం లేదు."

మోహన్ వెనక్కి తిరిగి చూశాడు రుక్మిణి కేసి. "నిజంగా అంటున్నావా?"

రుక్మిణి నవ్వింది — "ముందు కాఫీ తీసుకో."

"ఊహూ! ఎందుకలా అన్నావో చెప్పు!"

"అయ్యో, కాఫీ చల్లారిపోతుందయ్యా!"

"పోతే పోనీ! మళ్ళీ తెస్తావు. ముందు నేనేం మారిపోయానో చెప్పు!"

"ఎందుకు చెప్పనూ? ఇదివరకు నీ విషయాలన్నీ నాతో చెప్పేవాడివి. నా సలహాలు కూడా అడిగేవాడివి. నాతో సంప్రదిస్తే గానీ నీకు తృప్తిగా ఉండదనే వాడివి. ఇప్పుడో? చూస్తున్నాను కదూ? నీ ఆలోచనలు నీవి. నీ అభిప్రాయాలు నీవి. నీ వ్యవహారాలు నీవి. మంచిదే! నువ్వంత సమర్థుడివి కావటం కన్నా నాకేం కావాలి?"

"ఊఁ కానియ్... కానియ్!"

"విజయ విషయంలో నీ ఉద్దేశ్యమేమిటో చెప్తే కనీసం అర్థం చేసుకోవటానికైనా ప్రయత్నించ లేనంటావా?"

మోహన్ మౌనంగా కాఫీ గ్లాసు అందుకున్నాడు.

రుక్మిణి అంది — "అప్పుడే మనం ఆ అమ్మాయిని చూసి రెండు వారాలు దాటింది. వాళ్ళకే మాటా రాయకపోతే మర్యాదగా ఉండదు. కొన్ని మర్యాదలు పాటించాలిగా?"

వింటూనే ఉన్నాడు మోహన్. కాఫీ గ్లాసు కింద పెట్టి నిట్టూర్చాడు. "కాఫీ బ్రహ్మాండంగా.... లేదు వదినా!"

ఒళ్ళు మండింది రుక్మిణికి — "నీ పెళ్ళాం వచ్చే వరకూ ఓపిక పట్టు!"

"తర్వాత?"

"కాఫీ నిజం కాఫీ లాగ బ్రహ్మాండంగా చేసి యిస్తుంది."

"నీ ఆశీస్సు ఫలించేస్తుంది సుమా!"

"ఇదిగో మోహన్! నువ్వింత పెంకిగా మాట్లాడగలవని నాకు తెలుసు. హాస్యాల్లో పెట్టి అసలు సంగతి దాటేస్తే వూరుకోను. నీ ఉద్దేశం ఖచ్చితంగా చెప్పేయ్! మీ అన్నయ్య, విజయవాడ వాసుదేవరావు గారికి ఉత్తరం రాసేస్తానంటున్నారు."

మోహన్ మళ్ళీ అద్దంలో క్రాపు చూసుకుంటూ నించున్నాడు - "నా ఉద్దేశం చెప్పేశాను ఎప్పుడో! ఇంకా ఎన్ని సార్లు చెప్పమంటావు?"

"ఏం చెప్పావు? నీ కిష్టం లేదనేనా? అన్నీ ఆలోచించావా?"

"అన్నీ అంటే? ఎన్ని?"

"ఆ అమ్మాయి చదువూ సంధ్యా వున్న పిల్ల. అలాంటి వాళ్ళు దొరకొద్దూ?"

"ఆఁ, అన్నీ ఆలోచించబట్టే ఆ మాట చెప్పాను."

ఎంతో నిరుత్సాహపడింది రుక్మిణి. "ఇంతకు ముందు ఇద్దరు పిల్లల్ని చూసి పెడ మొహం పెట్టావు. నిన్నెవరన్నా కారణం అడిగారా? కాని, విజయ లాంటి అమ్మాయిని చూసి కూడా ఈ పాటే పాడుతూంటే నిన్నేమనుకోవాలి?" — అంతలోనే రుక్మిణికి చాలా కోపం వచ్చేసింది. "నువ్వేం ఇంద్రుణ్ణో చంద్రుణ్ణో అనుకుంటున్నావా? నీ కీ భూమండలంలో ఏ ఆడ పిల్లా తగదనుకుంటున్నావా?"

"వదినా ప్లీజ్!" — ప్రాధేయపడ్డాడు మోహన్. "కోపం తెచ్చుకోకు వదినా! ఆవేశంతో ఆలోచిస్తే నన్ను అర్థం చేసుకోలేవు."

"ఏమిటి నిన్ను అర్థం చేసుకునేది? అసలు నాకో మాట చెప్పు. విజయని రెండు కళ్ళూ పెట్టుకుని సరిగ్గా చూశావా?"

"చెప్పమంటావా?" — నిస్సంకోచంగా అన్నాడు మోహన్. "వెళ్ళింది మొదలూ వచ్చేవరకూ ఆ అమ్మాయినే చూశాను."

"ఎలా ఉంది?"

"తెల్లగా.... అందంగా.... చక్కగా ఉంది."

"ఏం చదువుకుందో కూడా తెలుసా?"

"ఆఁ తెలుసు. బి.ఎ. పరీక్షలు రాసింది."

"అవునా? అన్నీ నువ్వే ఒప్పుకుంటున్నావు. అందంగా ఉన్న పిల్ల.... చదువుకున్న పిల్ల.... కావాలన్నావు. తీరా ఇప్పుడు నచ్చలేదంటావా?"

నుదురు చిట్లించాడు మోహన్ — "అబ్బ, నచ్చకపోవటం కాదు వదినా! ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేదంటున్నాను. నేనేం మళయాళంలో మాట్లాడు తున్నానా నీ కర్థం కాకపోవటానికి?"

అయోమయంగా చూసింది రుక్మిణి — "నచ్చకపోవటం, ఇష్టంగాక పోవటం, ఒకటి కాదన్నమాట."

"కాదు, ఆ అమ్మాయి అన్ని విధాలా నచ్చింది. కానీ పెళ్ళి చేసుకుని నా భార్యని చేసుకోవటం నాకిష్టం లేదు."

రుక్మిణి విస్మయంగా మరిది మాటలు వింటూ నించుంది.

"నువ్వే ఆలోచించు వదినా! నేను బి.ఎ. ఆ అమ్మాయి కూడా బి.ఎ. నాతో సరిసమానంగా చదివిన పిల్లని ఎలా పెళ్ళి చేసుకోను? నేను మాస్టర్ డిగ్రీ వాణ్ణయినా అయితే, నిరభ్యంతరంగా ఒప్పుకునే వాణ్ణి. పోనీ ఆ అమ్మాయి స్కూలు ఫైనల్లో, పి.యు.సి. నో అయినా ఫర్వాలేదు. అంతే గానీ, భార్యాభర్తలిద్దరూ ఒక్కలాగే చదువుకుంటే బాగుంటుందా?"

రుక్మిణి ఆశ్చర్యంతో తల మున్కలైంది. మోహన్ విజయని కాదన్న కారణం, తీరా తెలిశాక, అసలది ఎలాంటి కారణమో అర్థం కాకుండా పోయింది. కాస్సేపటికి అంది — "అయితే మోహన్! భార్య, భర్తతో సరిసమానంగా చదువుకో కూడదన్నమాట!"

తనని వదిన గారు హేళన చేస్తోందేమోనన్న అనుమానంతో సూటిగా చూశాడు మోహన్ — "పోనీ, ఆవిడ బి.ఎ. కదా? నేను స్కూలు ఫైనల్ అయితే ఎలా ఉంటుంది?" అన్నాడు.

"ఆడది ఎక్కువా, మగవాడు తక్కువా చదివి ఉంటే, మన సంఘం దృష్టిలో బాగుండదనుకో" అంది రుక్మిణి, తను చెప్పింది బాగుందా అని సందేహిస్తూనే.

"సరిగ్గా చెప్పావు. ఇదీ అంతే. భార్యా భర్తలిద్దరూ సరి సమానంగా వున్నా మన సంఘం దృష్టిలో బాగుండదు."

"ఇద్దరు డాక్టర్లు — ఇద్దరు లాయర్లు — పెళ్ళిళ్ళు చేసుకుంటారు. వాళ్ళ మాటేమిటి?"

"అది వేరు. వాళ్ళకీ దీనికీ పోలిక కుదరదు. వాళ్ళది ఒకటే వృత్తి."

"అయితే నీ భార్య నీ కన్నా తక్కువ స్థాయిలోనే వుండాలన్నమాట!"

మోహన్ మాట్లాడలేదు.

"ఇందాక నే నన్నది తప్పే మోహన్! భర్త కన్నా భార్య ఎంత ఎక్కువ చదువుకున్నా ఫర్వాలేదు. మనసుల్లో మంచితనాలు వుండాలి గానీ చదువుల్లో ఎక్కువ తక్కువ లుంటేనేం?"

"అబ్బో! ఐదు నిమిషాల కన్నా ఇప్పుడు చాలా గొప్పదానివయ్యావే!"

"నే నో మాట అడుగుతాను, కోపం తెచ్చుకోవుగా?"

"కోపం దేనికి?" అంటూ నవ్వు తెచ్చుకున్నాడు మోహన్. "అడుగూ."

రుక్మిణి ఒక్క క్షణం తటపటాయించింది — "ఇన్నాళ్ళూ నీ గురించి ఎంతో ఉన్నతంగా అంచనా వేశాను. కానీ.... నీ సంస్కారం ఇంత తేలికైందని తెలుస్తోంటే...."

"వదినా!" — మోహన్ కంఠ స్వరంలో తీవ్రత ధ్వనించింది. "నా గురించి నువ్వు వేసుకున్న అంచనాలకు ఎవరు బాధ్యులు? నేను సంస్కారవంతుణ్ణని ఎవరితో చెప్పుకున్నాను?"

"ఎందుకు చెప్పుకోలేదు? సీతాలక్ష్మి సంబంధం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=684**

* * *

**Read more books of Ranganayakamma @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=181**